
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 23.2024
హైదరాబాద్

## భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చేందుకు ధరణిలో అర్ఓఅర్ చట్టం ను తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అందుకు స్పందిస్తూ ఆయన ఆయా డిపార్ట్మెంట్ అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గిరి కుటుంబాన్ని పరామర్శ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత కల్వకుర్తి:

కల్వకుర్తి నియోజకవర్గ%శీ% వెల్దండ మండలం రాఘుయపల్లి గ్రామానికి చెందిన రాయకంటి గిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా గిరి కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మెండే కొండలు యాదవ్, మెండే శ్రీను,బర్కం గణేష్ నర్సింహా రాజు శ్రీనివాస్ పెద్ద యాదయ్య యాదయ్య కుమార్ ఇదన్న శ్రీను మహేష్ యాదగిరి శ్రీహరి తదితరులుపాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం ముప్కాల్ గ్రామానికి చెందిన మాజీ భీంగల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ గున్వీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టిలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులై,నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో ప్రజాసేవ చేయడానికి కాంగ్రెస్ పార్టిలో చేరుతున్నట్లు ముప్కాల్ గ్రామ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు గున్వీర్ రెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన గున్వీర్ రెడ్డికి పార్టీ కండువా కప్పి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్వాగతించారు. గున్వీర్ రెడ్డి తో పాటు పలువురు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### ప్రజావాణిలో 178 దరఖాస్తులు స్వీకరణ..

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లా లో పనిచేసే ప్రతి జిల్లా అధికారి క్షే త్ర స్థా యి లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మీ పరిది లోఉండే మండలాల్లో పర్యటించి ఎ ఎ పనులు జరుగుతున్నాయి, ఇంకా జరగవలసిన పనులు ఏవి పెండింగ్ ఉన్నవో తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు.జిల్లా లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 178 అర్జీలు రాగా భూ సర్వే,పెన్షన్ , ఇతర భూ సమస్యలకు సంబంధించినవి, ఇతర శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇంచార్జి లోకల్ బాడీస్ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్ , ట్రైని కలెక్టర్ ఉమా హారతి,ఆర్డీవో వాసు చంద్ర,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెగారెడ్డి గురిగింజ వ్యవహారం.

### దళారి వ్యవస్థను ప్రోత్సహిస్తుంది ఎమ్మెల్యే.

### కాంగ్రెస్ నాయకుల ద్వారా చెక్కులను ఇప్పించడం విడ్డూరం.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

బీఆర్ఎస్ నాయకులు దళారులను నమ్మొద్దు, దళారీ వ్యవస్థను నిర్మూలించాలి అంటూ వనపర్తిఎమ్మెల్యే తూడి మేగారెడ్డి దళారి వ్యవస్థను ప్రోత్సహించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే తీరు గురిగింజ వ్యవహారం గా ఉందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్స్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే 19వ తారీఖు రోజు కొంత మంది లబ్దిదారులకు పంపిణీ చేసి మిగతా చెక్కులను కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇప్పించడం విడ్డూరంగా ఉందని మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్ విమర్శించారు. గతంలో నిరంజన్ రెడ్డి సి.ఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కార్యాలయం నుంచిఫోన్ ద్వారా తెలియజేసి వారికి భోజనం పెట్టీ అందజేసేవారని అన్నారు.ఎమ్మెల్యే మేగారెడ్డికొంత మందికి అందించి మిగతా చెక్కులు కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి పంపణి చేయించడం అంటే దళారి వ్యవస్థను ప్రోత్సహించడం అవుతుందని మరి అవినీతికి ఆస్కారం ఉంటుంది అని ఆరోపించారు. ఇప్పటి వరకు గత ప్రభుత్వం ద్వారా వచ్చిన 119 సి.ఎం.రిలీఫ్



ఫండ్స్,200 పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం తప్ప వారు కొత్తగా మంజూరు చేయించలేదని వారు ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారు అందజేయాలని డిమాండ్ చేశారు.నిరంజన్ రెడ్డి హయాంలో మంజూరు కావలసిన చెక్కులు ఇంకా 1000 వరకు వుంటాయని వాటిని నేరుగా పోస్ట్ ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, నాగన్న యాదవ్, ఎద్దుల.సాయికుమార్,స్టార్.రహీమ్,మహేశ్వర్ రెడ్డి, జోహెబ్,చిట్యాల.రాము,పెద్ద ముక్కల.రవి,హమాలీ వెంకటేష్,ఎన్.రాములు,తోట.శ్రీను పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

### విద్యారంగ సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక విద్యార్థి సంఘం పిడిఎస్యు వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా పాఠశాలలు,కళాశాలలు ఓపెన్ చేసి 2నెలలు కావస్తున్న ఇప్పటికి విద్యార్థులకు సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారు .విద్యారంగ సమస్యలపై విద్యార్థుల హక్కుల కోసం పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు నేటి వరకు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, హాస్టల్, కాలేజీ, స్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎస్సీ ఎస్టీ బిసి ,మైనారిటీ గురుకులంలో సౌకర్యాలు కల్పించి.ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచి.సొంత భవనలు నిర్మించాలి. ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచి. స్కావెంజర్లను నియమించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో 25%శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని అని వారు డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు.. భానుప్రకాష్,నరేందర్, అనిల్,మోహన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేదరమెట్ల గ్రామ సర్పంచ్ పోటీకి నేను సిద్ధం

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ మండలంలోని మేదరమెట్ల బీసీ రిజర్వేషన్ అయినట్లయితే తాను సర్పంచ్ గా పోటీ చెయ్యనున్నట్లు యువ నాయకుడు, భూపాలపల్లి బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ బీసీ యువజన నాయకుడు (%చీఖ%) నెహ్రూ యువ కేంద్ర సంఘటన జిల్లా అడ్వైజర్ బోర్డు మెంబర్, తెలంగాణ పద్మశాలి యువజన సంఘం సెక్రటరీ చింతకింది సురేష్ సిద్ధం అంటున్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎలక్షన్లో పోటీ చేయడం కోసం ఇప్పటినుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు ఎందుకోసం మేదరమెట్ల గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా ప్రజాప్రతినిధులతో ఉన్న పరిచయాలతో పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు ప్రజలలో తనదైన ముద్ర వేసుకునేలా సామజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సర్పంచ్ బరిలో పోటీకి



సిద్ధంగా ఉన్నారని సంకేతాలు పంపుతున్నారు. మేదరమెట్ల గ్రామంలో గత పది సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజాపాలన అని చెప్పుకొని ప్రజలను నమ్మించి మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు కానీ వారు గద్దెనెక్కి ఆరు నెలలు కాస్తున్న ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్నట్లు కాంగ్రెస్ పాలన కొనసాగుతుంది అభివృద్ధి అయ్యిందంటే అది ఒక నరేంద్ర మోడీ వల్లనే అభివృద్ధి అని ఎద్దేవా చేశాడు మేదరమెట్లని అభివృద్ధి పథకంలో నడిపించేందుకు రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు తెలిపారు గ్రామ పెద్దలు యువకుల సహాయ సహకారాలతో గ్రామంలో నెలకున్న సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు.

విజేత
మంగళవారం జూలై 23.2024
హైదరాబాద్
STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# వర్షాలు, వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

## - జిల్లా కలెక్టర్, ఎస్పీ, అన్ని శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
గత వారం రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అన్ని శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. వరద ఉధృతి గల వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎవరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లోద్దని విజప్తి చేశారు.గతేడాది ఇదే నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

**ధర్మారావుపేట ఊర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్..**
భూపాలపల్లి కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి చెరువు కట్టను పరిశీలించారు. గతేడాది ఇదే సమయంలో ధర్మారావుపేట ఊర చెరువు కట్ట నాలుగు చోట్ల గండ్లు పడగా, వాటిని నీటిపారుదల శాఖ మరమ్మత్తులు చేసింది. మళ్ళీ భారీ వర్షాలు కురిస్తే కట్ట పరిస్థితిపై ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి : చిన్నంబావి మండల బిజెపి అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి

**కాంగ్రెసు అధికారంలోకి వస్తే ఆరు నెలలో కులగన్నా చేస్తామన్న హామీ నేరవేర్చాలి!!**

**ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి!!**

**ఇచ్చిన మాట ప్రకారం ప్రతి జిల్లాకు బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలి!!**

**అర్హులైన బీసీ లందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలి!!**

**బిసి అభివృద్ధికి ప్రతి ఏటా 20 వేల కోట్లు ఖర్చు చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలి!!**



అక్షర విజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని చిన్నంబావి మండల బిజెపి మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నంబావి మండల ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా చిన్నంబావి మండలంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు పరచడంలో అలసత్వం వహిస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు.ఇచ్చిన హామీలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి,వనపర్తి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్,బిజెపి మండల సీనియర్ నాయకులు కురుమయ్య,గోపి నాయుడు,చిన్నంబాయి మండలం ఓబిసి ప్రధాన కార్యదర్శి జింకల కిరణ్,పబ్బ నరసింహ గౌడ్,దాసరి నారాయణ,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా జిల్లా కమిటీ ఎంపిక.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సమక్షంలో మహిళా మోర్చా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ మాట్లాడుతూ జిల్లా కమిటీలో ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్సులు తెలియజేస్తూ రేపు రాబోవు రోజుల్లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసే మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని గెలిపించుకోవాలని వారు అన్నారు. అశ్విని రాధజిల్లా. అధ్యక్షురాలు,టీ.అర్చన,జిల్లా ఉపద్యక్షురాలు సూగూరు లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శిజీ. కవిత యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శిటీ. అరుణ,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణమ్మ జిల్లా కార్యవర్గ సభ్యురాలుమహేశ్వరి,జిల్లా కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి,జిల్లా కార్యదర్శి బండి పుష్ప.జిల్లా కార్యదర్శి జీ. సరోజ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి.జిల్లా కోశాధికారి జిల్లా సభ్యురాలు జ్యోతిజిల్లా సభ్యురాలు మంగమ్మ జిల్లా సభ్యురాలు లక్ష్మి నరసమ్మ జిల్లా సభ్యురాలు పద్య జిల్లా సభ్యురాల కే. విమల జిల్లా కార్యదర్శి సత్యమ్మ రజక జిల్లా సభ్యురాలు,బలిజ పావని,జిల్లా సభ్యురాలు జ్యోతి,జిల్లా సభ్యురాలు కే. సుశీల జిల్లా సభ్యురాలు పార్టీ చేసే ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకొని బిజెపి పార్టీకి న్యాయం చేయాలని వారు అన్నారు
ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి. నారాయణ, మాజీ కౌన్సిలర్ వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము, వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఏ సీతారాములు, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, పెద్దిరాజు, రాయన్న, పీఎం రాము, బక్క శీను, మహిళ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన, సుగురు లక్ష్మి ,కవిత, అరుణ, విమల, పద్మ ,బిజెపి మహిళా మోర్చా నాయకులు కార్యక్రమంలో పాలుపంచుకొని బిజెపి పార్టీకి న్యాయం చేయాలని వారు అన్నారు
ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి. నారాయణ, మాజీ కౌన్సిలర్ వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము, వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఏ సీతారాములు, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, పెద్దిరాజు, రాయన్న, పీఎం రాము, బక్క శీను, మహిళ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన, సుగురు లక్ష్మి ,కవిత, అరుణ, విమల, పద్మ ,బిజెపి మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అనారోగ్యం భారినపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 44మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 44 మందికి రూ.11,94000 రూపాయలు విడతగా చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.లబ్దిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అలాగే లబ్దిదారులకు అప్లై చేసుకున్న మొత్తంలో 50 శాతం విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 91 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న మద్దిపాటి



గోపాలపురం అక్షర విజేత
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం నాడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్నారు

5

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
మంగళవారం జూలై 23.2024
హైదరాబాద్

## రంగాపురంలో మిర్చి పంట పెంపకంపై రైతులకు అవగాహన



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్రం మామునూరు, మరియు కృషి జాగరణ సంస్థలు సంయుక్తంగా రైతులకు మిర్చి పంట పెంపకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న, భూపాలపల్లి వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావులు హాజరైనారు. ఈ సందర్భంగా రైతుల నిర్దేశించి వారు మాట్లాడారు. రైతులు దిగుబడి పైన కాకుండా..నాణ్యత ప్రమాణాల పైన కూడా అవగాహన కలిగి ఉండాలని, వీటికోసం సోలార్ డ్రైర్స్ వాడి ఎండబెట్టాలని, దీనివలన ఇతర దేశాలకు కూడా మిర్చి పంటను ఎగుమతి చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా రైతులందరూ సామూహిక సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. అలాగే కలుపు మొక్కలు లేకుండా చూడాలన్నారు. రైతులు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేసుకొని మిర్చి పంట నుండి లాభాలు పొందాలని సూచించారు. భూపాలపల్లి ప్రాంతంలో మిరప పంటను ప్రతి సంవత్సరం ఒకే ఏరియాలో ఎక్కువగా పండిస్తున్నారని, దీనివలన ఎండు తెగులు ఎక్కువగా వస్తుందన్నారు. పంట మార్పిడి కచ్చితంగా చేయాలని సూచనలు చేశారు. తామర పురుగుల నివారణకు విచక్షణ రహితంగా పురుగుమందులు వాడుతున్నారన్నారు. అలాగే ప్రతి సంవత్సరం లక్షాధికారి రైతును గుర్తించి కృషి జాగరణ సంస్థ నుంచి సత్కరిస్తామని రీజనల్ మేనేజర్ మహంతి తెలిపారు. అనంతరం డాక్టర్ రాజు, డాక్టర్ సౌమ్యలు మిరప పెంచుకునే విధానం పైన మరియు చీడపీడల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు ఉత్తమ రైతులు జనార్ధన్ రావు, దేవేందర్ రెడ్డి లను శాలువా కప్పి ఉత్తమ అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పుణరంకితం కావాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో సి.పి.ఐ.ఎం.ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర నాయకులు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, అమర వీరుడు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మోర్తాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సి. పి. ఐ. ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఎస్. సురేష్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని, ఆయన పేర్కొన్నారు. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచా రని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవోద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీ.జే.ఎస్.ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్యులో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్సి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు. చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. ఎం.ఎల్. మాస్ లైన్ ,ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ నాయకులు సత్యక్క, కమ్మర్ పల్లి మండల కార్యదర్శి అశోక్, మోర్తాడ్ మండల నాయకులు దయల్ సింగ్, జి. పి.వర్కర్స్ దశరథ్, రాజేశ్వరి, నరసయ్య , పోషన్న, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికులకు పార్టీ అండగా ఉంటుంది

## గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు

**గోపాలపురం అక్షర విజేత**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్కు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన కోట సురేష్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. కోట సురేష్ జనసేన క్రియ శీలక సభ్యత్వం తీసుకున్నారు. అందులో భాగంగా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె నాగబాబు చేతులమీదుగా ఐదు లక్షల రూపాయల బీమా చెక్కును సురేష్ కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా సోమవారం నాడు దేవరపల్లిలో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సురేష్ భార్య పుష్పాకు కార్యకర్తలు ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయలు చెక్కును నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు బాసటగా నిలవడానికి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి 2000 రూపాయలు విలువ చేసే బీమాను కడుతూ కార్యకర్తలకు కుటుంబాలకు అండగా ఉంటున్నారని. ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షలు, గాయాలు అయితే 50,000 తక్షణమే అందిస్తారని పేర్కొన్నారు. జనసేన పార్టీ సభ్యత్వాలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, గ్రామ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు, కృష్ణం పాలెం సర్పంచ్, నా యుడు



దుర్గాప్రసాద్, పప్పు వెంకట రామారావు చప్పటీ శివ నాగ ప్రసాద్, సూరిశెట్టి బాలు, సిద్ధ తాతబ్బాయి, పసుపులేటి ప్రసాద్, జాజిమొగ్గలా శ్రీనివాస్ (జెకే) దుగ్గిన లీలా కృష్ణ గంగాధర్, సింగ్, సత్యనారాయణ తదితర జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి.

### విద్యుత్తు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి.

### ఎమ్మెల్యే మేఘారెడ్డి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సోమవారం వనపర్తి డి ఈ కార్యాలయంలో ఆయన అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.వనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ పరమైన సమస్యల పరిష్కారానికి కొత్తగా ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, నియంత్రికలు, విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు అధికారులు అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాను అందించాలని, నియంత్రికల వద్ద వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆయన వారికి సూచించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,



సత్య శీలా రెడ్డి వనపర్తి అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కొత్తకోట ఏడి శివశంకర్ రెడ్డి, వనపర్తి ఏడి వేణు.వనపర్తి ఏ ఈరాజయ్య గౌడ్,ఖిల్లా ఘనపురం ఏ ఈ కొండయ్య, వనపర్తి మండల శ్రీనివాసులు, పెద్దమందడి మండలఏఈ.శ్రీకాంత్, గోపాల్పేట ఏ ఈహర్షవర్ధన్ రెడ్డి పెబ్బేరు ఏ ఈ అభిలాష్, శ్రీరంగపురం ఏ ఈ సుఖేష్, పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కొమరవెల్లి మండల కార్యవర్గ సమావేశం

### పాల్గొన్న జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, అది ఇంకా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువమోర్చా బొంగోని సురేష్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎర్రి ఉమా, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బూరుగోజు నాగరాజు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం సోమవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతితులుగా వచ్చిన రాష్ట్ర యువమోర్చ ప్రధాన కార్యదర్శి శ్రీ బొంగోని సురేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ తొకల ఉమారణి, జనగామ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ దండ్యాల లక్ష్మా రేడ్డి, మహిళా మొర్చ జిల్లా అధ్యక్షులు ఈర్రి ఉమా, సురేష్ రెడ్డి హాజరు కావడం జరిగింది. దీనిలో భాగంగా యువమర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సూరేష్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పోటీలో నిలబడి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. అలాగే గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆమీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది. వచ్చిన తరువాత కేవలం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఇచ్చి అన్ని హామీలు చేస్తున్నాం అని ఒక అబద్ధపు ప్రాపగాండా చేస్తున్నారు అని ప్రభుత్వం పై మండిపడడం జరిగింది. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా కింద ఇవ్వాల్సిన ఎకర 7500 రూపాయలు ఇవ్వకుండా రైతులను మోసం చేయడం జరిగింది అని మాట్లాడటం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి రుణమాఫీ కింద రైతులకు 31 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని చెప్పి కేవలం 6 వేల కోట్ల రూపాయలు ఇచ్చి, మొత్తం ఇచ్చినట్టుగా ప్రచారం చేస్తూ సంబరాలు చేసుకోవడాన్ని తప్పు పట్టడం జరిగింది. అలాగే అసెంబ్లీ కన్వీనర్ దండ్యల లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ మండలంలొ తపస్ పల్లి రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయిన ఇప్పటివరకు ఆ రిజర్వాయర్ నింపకుండ ప్రభుత్వం తాత్కరం చేస్తుంది అని చెప్పడం జరిగింది. రైతులు వరి నార్లు పోసి 40, 50 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు నీళ్లు లేక నాట్లు వేయలేదు అన్నారు. ప్రభుత్వం వెంటనే తపస్ పల్లి రిజర్వాయర్ నింపి మండలం లోని అన్ని గ్రామాల చెరువులు నింపి ప్రజలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే కొమురవెల్లి దేవస్థాన భూములు కబ్జాకు గురవుతూ అన్యాక్రాంతం అవుతున్నాయి అని చెప్పడం జరిగింది. ఆలయ భూములను వెంటనే సర్వే చేసి ఆ భూములకు చుట్టూ ప్రహరీ గోడ నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది. అధికార పార్టీ నాయకుల అండతో ఆలయం లో అవినీతి చేయడ జరుగుతున్నది అని విమర్శించడం జరిగింది. అలాగే మండల అధ్యక్షులు శ్రీ బురుగోజు నాగరాజు మాట్లాడుతూ కొమురవెల్లి మండలం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా మండలం లో అద్దె భవనాలలో పరిపాలన చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. వెంటనే కొమురవెల్లి మండలం లో ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే మల్లన్న జాతర సమయంలో ట్రాఫిక్ ఇబ్బందుల గురించి మాట్లాడుతూ స్థానిక గ్రామాల ప్రజలు వారి పని ముగించుకొని వాళ్ల వాళ్ల గ్రామాలకు వెళ్లకుండా పోలీసు వారు బారికేడ్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు అని చెప్పడం జరిగింది. వెంటనే రాబోయే జాతర సమయానికి మండలం లోని గ్రామాల ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందులకు గురిచేయకుండ ప్రత్యామ్నాయ మార్గాలను జాతర సమయానికి మండలం లోని గ్రామాల ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందులకు గురిచేయకుండ ప్రత్యామ్నాయ మార్గాలనుఏర్పాటు చేయాలని భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల యువ మోర్చ అధ్యక్షులు సనాది కరుణాకర్, సోషియల్ మీడియా కన్వీనర్ పుట్ట కనకయ్య, ఉపా అధ్యక్షులు బ్రహమండ్లపల్లి బాబు, లీగల్ సెల్ మెరుగు శరత్, కొమురవెల్లి శక్తి కేంద్ర ఇన్చార్జి మేర్గు కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.














## బురద గుంటను తలపిస్తున్న బిచ్కుంద ప్రధాన రహదారి
## పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
ఇదేదో బురద గుంట కాదు బురద కాలువ కాదు బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రధాన రహదారి. కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కమ్మరి గుడి వరకు గల ప్రధాన బిటీ రోడ్డు చిన్నపాటి వర్షానికే బురద గుంటగ మారిపోతుంది. ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనలకు చెందుతున్నారు. ప్రభుత్వాలు మారిన బిచ్కుంద రోడ్డు మాత్రం మారడం లేదని ప్రజలు విమర్శలు కురిపిస్తున్నారు. మేజర్ పంచాయతీ అయినా బిచ్కుంద ప్రధాన రోడ్డు పరిస్థితి అధ్వాన స్థితిలో ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేపట్టారే తప్ప ఇప్పటివరకు పనులు జరగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

## రమావత్ నాగు నాయక్ ని పరామర్శించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
పిఏపల్లి మండలం గడ్డమిది తండాకు చెందిన రమావత్ నాగు నాయక్ గత కొన్ని రోజుల క్రితం ఆరోగ్యం వికటించి అనారోగ్యానికి గురైన నాగు నాయక్ ని సోమవారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో రెండు కాలు పడిపోయిన నాగు నాయక్ కు తక్షణమే అధికారులు ట్రై సైకిల్ అందించాలని,విద్యార్థులకు అధికారులు ఉచిత విద్యను అందించాలని కోరారు.వెంట బిఆర్ఎస్ మండల అద్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,మద సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్,కర్నాటి రవికుమార్ ,కృష్ణా రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రవి నాయక్,కుంటిగొర్ల వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

## మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన లక్ష్మి ప్రసన్న భాస్కర్

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:



మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని హత్నూర మండలం చింతల్ చెరు గ్రామానికి చెందిన లక్ష్మి ప్రసన్న భాస్కర్ నామినేషన్ వేశారు. తన కుటుంబం కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు ఎంతో సేవ చేసిందని గుర్తు చేశారు. తన భర్త కూడా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిటిసి సభ్యుడు అని చెప్పారు. తాను కూడా ఎన్నో రోజుల నుండి ప్రత్యక్ష రాజకీయాలలో ఉండి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించానని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. తాను కూడా ఒక మహిళగా ప్రత్యక్ష రాజకీయాలలో పనిచేయాలనె ఉద్యేశంతొనె మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్ష పదవికి నామినేషన్ వేసినట్టు తెలిపారు. ఆగస్టు 5 వ తేదీ నుండి ఎన్నికలు జరుగుతాయని అక్కలు, చెల్లెల్లు, అన్నలు, తమ్ముల్లు అందరూ కలిసి తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. యువత అందులో మహిళలకు అవకాశం కల్పించాలని ఆమె కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## మట్టి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి...!

### -బురద రోడ్లను పరిశీలించిన సిపిఐ(ఎం) బృందం....!!



అక్షర విజేత మరిపెడ:–
మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో గత మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఐ (ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీ, మర్రిగూడెం, తదితర ఏరియాలో బురద రోడ్లను సిపిఐ (ఎం) నాయకులు బృందంతో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా నందిపాటి వెంకన్న మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మట్టి రోడ్లు దెబ్బతిన్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేగాక ఎస్సీ కాలనీ లో సవార్ లచ్చుమ్మ బజార్ లో జినక సైదులు ఇంటి సమీపాన రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. గతంలో ఇదే బజారుకు సీసీ రోడ్డు వచ్చినప్పటికీ చివరిదాకా పోయలేదని, ఆ రోడ్డు పోసి 15 సంవత్సరాలు దాటిందని, మిగిలిన మట్టి రోడ్లు వరద తాకిడికి దెబ్బతిన్నాయని తెలిపారు. మర్రిగూడెం బీసీకాలనీలో వాటర్ ట్యాంక్ బజార్ కు అట్లాగే కామెండ్ల వెంకన్న బజారుకు సరైన రోడ్లు లేవని, ఆ కాలనీలో ఉంటున్న వారికి వీధిలైట్లు లేవన్నారు. గ్రామ మొత్తంలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలన్నారు.అట్లాగే జిన్న బిక్షం ఇంటి పక్కన రెండు వైపులా సిసి రోడ్డు నిర్మించాలని, అక్కడ అంగన్వాడి స్కూలుకు వెళ్లాలంటే పిల్లలు గర్భిణీ స్త్రీలు వర్షాలు వచ్చినప్పుడల మట్టి రోడ్లతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. పలు కాలనీలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై గతంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పెద్దగా పట్టించుకోలేదని ఈసారి మీరు స్పందించకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొలుపుని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. మట్టి రోడ్ల సమస్యకు పరిష్కారం చూపాలని, ఆ మట్టి రోడ్లకు తాత్కాలిక పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ పరిశీలన బృందం లో సిపిఐ(ఎం) సభ్యులు జిన్నా మాధవి, కొండ ఉప్పలయ్య, కామీడ్ల వెంకన్న, ఎర్ర వెంకన్న, జినక సైదులు, తో పాటు ఆ కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## మరికల్ తాసిల్దార్ కి వినతి పత్రం..

### -రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్.





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ
మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ మరికల్ మండల తాసిల్దార్ కి లిఖితపూర్వకంగా వినతి పత్రం అందించడం జరిగింది. ఓబిసి మోర్చా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు 25 శాతం నుండి 42 శాతానికి పెంచాలి,గొల్ల కురుమలకు రెండు లక్షల ఇచ్చిన హామీ ప్రకారం వారి అకౌంట్లో జమ చేయాలి, బిసి సబ్ ప్లాన్ కు 20వేల కోట్ల రూపాయలు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయించాలి,ఎంపీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి,బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వడ్డీ లేకుండా 10 లక్షలు రుణాలు ఇవ్వాలి అలాగే ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు.ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా అధికార ప్రతినిధి రవి కుమార్, జిల్లా ఓబిసి మోర్చా ఇంచార్జ్ లక్ష్మణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు డి.తిరుపతి రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్,బిజెపి మండల ప్రధానకార్యదర్శి వేణు గోపాల్,టౌన్ ప్రెసిడెంట్ ఓంప్రకాష్ ,రాజేశ్, వెంకటేష్,నరేష్,నరేష్ గౌడ్, నిఖిల్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొప్పదండిలో బోయినపల్లి జన్మదిన వేడుకలు



అక్షర విజేత,చొప్పదండి:
బోయినిపెల్లి వినోద్ కుమార్ జన్మదిన సందర్భంగా చొప్పదండి పట్టణంలోని 2వార్డు కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో యువజన విభాగం నియోజకవర్గం బందరపు అజయ్ కుమార్ గౌడ్ నాయకులు దండే కృష్ణ సిరిపురం మల్లేశం సిరిపురం సత్యం ఆనందం వెంకటేష్ శంకరయ్య సేపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నిరంతరం కష్టపడ్డ వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో కీలక పాత్ర పోషించి రైతు బీమా పథకంలో ఎల్ఐసి నీ ఒప్పించడంలో కీలకపాత్ర వహించి కరీంనగర్ స్మార్ట్ సిటీ తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు అని తెలిపారు

## అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న మద్దిపాటి



గోపాలపురం అక్షర విజేత
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం నాడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై ప్రజల ను అప్రమత్తం చేయండి



అక్షర విజేత మరిపెడ:–
మరిపెడ మండల కేంద్రం లో సీజనల్ వ్యాధులపై సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తొర్రూర్ డీప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ గుండాల మురళీధర్ రావడం జరిగింది. డాక్టర్ మురళిధర్ మాట్లాడుతూ ఈ వర్ష కాలంలో ఈగలు, దోమల వలన వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మండలం లో ఉన్నా ఆరోగ్య సిబ్బంది పంచాయతీ రాజ్, రెవిన్యూ అంగన్వాడీ సిబ్బంది కలసి ప్రతి గ్రామం లో ఫీవర్ సెర్వే చేయలని, డ్రై డే ఆక్టివిటీస్ చేయలని వర్షం నీరు నిల్వ ఉన్న ప్రదేశాలు గుర్చి ఆయిల్ బాల్స్, స్ప్రే చేయాలని, దోమలు పెరగకుండ ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. దోమల వలన ముఖ్యంగా మలేరియా,డెంగీ, ఫైలరియా, మెదడు వాపు, చికెంగున్యా వంటి ప్రమాద కర వ్యాధులు సంభావిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ సైదులు, ఎంపీడీఓ రామారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ఎంపీవో పూర్ణ చందర్,హెల్త్ సూపెర్వైసోర్ ఏఎన్ఎం లు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపెర్వైసోర్, తదితరులు పాల్గొన్నారు

## గురువే మన మార్గ దర్శకుడు

**. . . గురు పూర్ణమి కార్యక్రమం లో మాట్లాడిన పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్**
**. . . శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా గురు పూర్ణిమ కార్యక్రమం**
**. . . మాతాజీలను సన్మానించి పాఠశాల యాజమాన్యం**



అక్షర విజేత, నందిపేట్ :
ఆర్మూర్ మున్సిపల్ పట్టణం లోని ప్రముఖ పాఠశాల అయిన శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో ఘనంగా గురుపౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రముఖులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ గురువుల యొక్క ప్రాధాన్యత గురువు లేనిదే ఏది లేదని ,విద్యార్థిని విద్యార్థులు అందరూ అల్లరి చేయకుండా బాగా చదుకోవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని గురువులకు గౌరవం ఇవ్వాలని తెలియజేశారు.తదుపరి జిల్లా కార్యదర్శి రవినాథ్ మాట్లాడుతూ తల్లి తండ్రి మొదటి గురువులని,ఆచార్యులు మాతజీలు రెండవ గురువులని తెలియజేసారు.పాఠశాల మేనేజ్మెంట్ భాను తేజ మాట్లాడుతూ వేద వ్యాసుని ప్రాముఖ్యతను తెలియజేస్తూ గురు పూర్ణిమ గురించి తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గురువే మార్గ దర్శకుడని,గురువు చూపే మార్గం లోనే వెళ్ళాలని ,సన్మార్గంలో నడవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసారు .తాను అదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదుకున్నానని విద్యార్థులతో తన భావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ సరస్వతీ విద్యా మందిరాల ఇందురు జిల్లా కార్య దర్శి రావినాథ్,వెల్మల్ పాఠశాల ప్రధానాచర్యులు కృష్ణ కుమార్,పాఠశాల మేనేజ్మెంట్ భాను తేజ,పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ ముద్ర కోల,మాతాజీ లు సోనాలి,శైలజ,సింధుజ,మంజుల,వేద,ప్రియాంక,నిహారిక,ప్రత్యూష ,పి ఈ టి అంజలి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్, బాల్కొండ, భీంగల్, వేల్పూర్, మెండోరా, ఏర్గట్ల, ముప్కాల్ మండల కేంద్రంలో గల వ్యవసాయ కార్యాలయాల్లో ఆయా మండలాల కేంద్ర, ఆయా గ్రామాలలోని రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారులు తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు భీంగల్ ఏ. డి. ఏ. మల్లయ్య, వ్యవసాయ శాఖ ఏ.వో. అధికారులు లావణ్య, అబ్దుల్ మాలిక్, మహేందర్ రెడ్డి పలువురు ఏ.వో.లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 14, ఆగస్టు, 1965 నుండి 14, ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులకు మాత్రమే రైతు బీమా కు అర్హులనే వ్యవసాయ అధికారులు తెలిపారు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయసు ఉన్న రైతులు మాత్రమే ఈ రైతు బీమా చేసుకోవాలని వారు పేర్కొన్నారు. నూతనంగా పాస్ బుక్ పొందిన రైతులు మాత్రమే తప్పనిసరిగా రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని వారన్నారు. గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు నామిని మార్పులు, ఆధార్ మార్పుల కొరకు ఈనెల 30 లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ 28 వరకు నూతన పాస్బుక్కులు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా చేసుకోకపోయినా, ప్రభుత్వం ఇప్పుడు రైతు బీమా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని ప్రతి రైతు బీమా సౌకర్యాన్ని పొందాలన్నారు. రైతు బీమా చేసుకునే రైతులు ఆయా మండలాల కేంద్రాల్లో గల వ్యవసాయ కార్యాలయానికి వచ్చి, పట్టాదారు రైతు స్వయంగా వచ్చి వ్యవసాయ కార్యాలయంలో గల సంబంధిత ఏ.ఈ.ఓ. లవద్ద రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమా దరఖాస్తు కోసం బీమా అప్లికేషన్ ఫారం, పట్టా పాస్బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వచ్చి రైతు బీమా దరఖాస్తులు చేసుకోవాలని నియోజకవర్గంలోని రైతులకు విన్నవిస్తూ కోరారు.

## జలదిగ్బంధంలో మెక్క గ్రామం

### ప్రభుత్వాలు మారిన గ్రామ దుస్థితి మారలేదు



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మెక్క గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామం మొత్తం జలమయమైంది. దీంతో మెక్క గ్రామానికి రాకపోకలు ఆగిపోయాయి. గ్రామానికి రోడ్డు లేకపోవడమే ఈ పరిస్థితికి కారమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన తమ సమస్య పరిష్కరించడం లేదని గ్రామస్తులు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చెయ్యాలి




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చెయ్యాలి అని కొమురం భీం బీజేపి జిల్లా అధ్యక్షుడు అన్న కొత్తపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాగజ్ నగర్ ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు
ఇచ్చిన హామీలన్న నెరవేర్వాలని డిమాండ్ చేశారు.

## మత్స్యకార సొసైటీలలో ముదిరాజులకు భాగస్వామ్యం కల్పించాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గ ముదిరాజ్ కులస్తులను బి.సి. డి. నుండి, బీ.సీ. ఏ.లోకి, ముదిరాజ్ కులస్తులను మార్చాలని, అంతేకాకుండ, మత్సకార సొసైటీలలో భాగస్వామ్యం కల్పించాలంటూ సోమవారం జిల్లా ప్రజావాణిలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కరాటే రమేష్, బాల్కొండ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కం అశోక్, కమ్మర్పల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిలివేరి భూమేష్, వేల్పూర్ మండల అధ్యక్షులు కుంట నవీన్, మోర్తాడ్ ముదిరాజ్ కుల సంఘ సభ్యులు, రాజ్ కళ్యాణ్, శంకర్, దేవరాజ్, అశోక్, శివ, కిషోర్, మహేష్, అవనిస్ ,కులస్తులు, సోమవారం నిజామాబాద్ లోని కలెక్టర్ ఆఫీస్ కు తరలి వెళ్లి, జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ముదిరాజ్ జిల్లా, నియోజకవర్గ, వివిధ మండలాల అధ్యక్షులు, ఆయా గ్రామాల్లోని కులస్తులు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముదిరాజ్ కులస్తులను, బి.సి. డి. నుండి,బీ.సీ. ఏ.లోకి మారుస్తామని, అంతేకాకుండా ముదిరాజ్ కులస్తులకు మత్స్యకార సొసైటీలలో భాగస్వామ్యం కల్పిస్తామని ఎన్నికలలో హామీ ఇవ్వడం కాకుండ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చేర్చిందన్నారు. కానీ ఇప్పటి వరకు ముదిరాజ్ కులస్తుల కు ఇచ్చిన హామీలపై,ఎటువంటి నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోలేదని వారన్నారు.అలాగే ఉమ్మడి నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాలో తప్ప తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాలలో మత్స్యకార సొసైటీ లలో, ముదిరాజులకు భాగస్వామ్యం కల్పించిందన్నారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా లలో కూడా మత్స కార సొసైటీ లలో భాగం కల్పించాలని, ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీలలోకి వెంటనే మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసి, ముదిరాజులకు న్యాయం చేయాలని వారు కోరారు. అంతేకాకుండా ముదిరాజ్ ముదిరాజ్ కులస్తుల సంక్షేమ, అభివృద్ధి, పథకాల ఏర్పాటు చేసి అందించేందుకు, ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ముదిరాజ్ కులస్తులకు



కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నుంచి ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించాలని వారు కోరారు. ప్రజా ప్రభుత్వం నిలబడాలని కలెక్టర్ ని కోరారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా ముదిరాజ్ కులస్తులు ఏ, పాపం చేశారని, తమను మత్సకార సొసైటీలలో ఈ రెండు జిల్లాల్లో బాగా స్వామ్యం ఎందుకు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందని, అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ముదిరాజ్ కులస్తులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు కరాటే రమేష్ ముదిరాజ్, బాల్కొండ నియోజక ముదిరాజ్ అధ్యక్షులు జక్కం అశోక్, కమ్మర్ పల్లి ముదిరాజ్ మండల అధ్యక్షులు చిలివేరి భూమేష్,వేల్పూరు మండల అధ్యక్షులు కుంట నవీన్, మోర్తాడ్ ముదిరాజ్ సంఘ సభ్యులు రాజ్ కళ్యాణ్, శంకర్, దేవరాజ్, అశోక్, శివ, కిషోర్, మహేష్, అవనిష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి అధ్యక్షన నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**
దేవరకొండ పట్టణ అభివృద్ధికి కావలసిన నిధులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడి,నిధులు తెచ్చి పట్టణం అభివృద్ధి చేసుకుందాం.ప్రతి వార్డులో సమస్యలను అడిగి తెలుసుకోని పరిష్కారించాలి అన్నారు.అధికారులు నిర్లక్ష్యంగా ఉండకూడదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి వార్డులో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా విద్యుత్ అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు.ప్రస్తుతం ఈదురు గాలుల వల్ల కరెంటు తీగలపై చెట్లను పడకుండా ముందస్తుగానే చెట్లను తొలగించాలని అధికారులను సూచించారు.పట్టణ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.బదిలీ లో వెళుతున్న అధికారులను ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మంతు వెంకటేష్, పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తమ భూమిని తమకు అప్పగించాలని రైతులు పురుగుల మందు తాగే ప్రయత్నం చేశారు.

**సర్వే నంబర్ 1547/10 లో గల భూమిని కొందరు దౌర్జన్యంగా చదును చేస్తున్నారని ఆరోపణ.**

**దీనికి నిరసనగా తహసిల్దార్ కార్యాలయం వద్ద సుమారు రెండు గంటల పాటు రైతులు నిరసన ధర్నా.**

**తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన రైతులు.**

**అక్షర విజేత.రామాయంపేట**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజు రామాయంపేట పట్టణానికి చెందిన అన్నమైన మల్లయ్య తండ్రి
నర్సయ్య సర్వేనెంబర్ 1547/10 గల భూమి నలుగురు అన్నదమ్ముల మధ్యలో ఉన్న భూమిని మేము నలుగురం ఈ 1984 లో రిజిస్ట్రేషన్ చేసుకుని నలుగురి పేర్ల మీద మార్పిడి చేసుకుంటిమి.ఇప్పటివరకు మేము 40 సంవత్సరాలుగా కబ్జా ఉండి భూమిని సాగు చేసుకుంటున్నాము.ఈ ఖరీఫ్ సీజన్ లో పంట వేస్తుండగా మా పక్కన భూమి సాగు చేస్తున్నటువంటి నలుగురు వ్యక్తులు రామాయంపేట కు చెందిన శీలం వెంకట్ రెడ్డి,బాల్ రేడ్డి,అభిలాష్ రెడ్డి, అనిల్ రెడ్డి వీరు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకోవాలని



పోలీసుల ద్వారా మమ్మల్ని బెదిరించి ఈ భూమి మాది అని లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి విషయంలో తహసిల్దార్ రజిని కుమారికి ప్రజావాణిలో వినతి పత్రం తాము అందజేశామని తెలిపారు.ఈ భూమి విషయంలో ఇటు ప్రభుత్వ అధికారులు పోలీసులు తమకు న్యాయం చేసి మా భూమిని మాకు ఇప్పించాలని వారు కోరుతున్నారు. తాసిల్దార్ కార్యాలయం ముందు సుమారు రెండు గంటలపాటు నిరసన ధర్నా చేపట్టిన రైతులు తహసిల్దార్ రజనీకుమారికి వినతి పత్రం అందజేశారు.

## గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటిన సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి

**అక్షర విజేత కల్వకుర్తి**
మానవ మనుగడకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి అన్నారు. ఈరోజు ఏడో విడత గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం ఒడిశా స్పీకర్ సురమా పాది మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ చేతుల మీదుగా భువనేశ్వర్ లో ప్రారంభించడం జరిగిందని వారి పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని కోరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం లక్ష్మీ నరసింహా రెడ్డి మాట్లాడుతూ భారాసా ప్రభుత్వ హయాంలో గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామపంచాయతీకి నర్సరీని ఏర్పాటు చేసి నిర్దిష్ట కాలవ్యవధిలో,ఉద్యమ స్ఫూర్తితో కోట్ల సంఖ్యలో మొక్కలు నాటి భారత దేశంలో రికార్డు సృష్టించిందని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో గడిచిన పాలకమండలి నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా ఎదిగిన సందర్భం ప్రతి సర్పంచ్ మరియు పాలకమండలికి సంతోషాన్నిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని



మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ప్రధానోపాధ్యాయులు జంగయ్య,ఉపాధ్యాయులు రాధాకృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు గురిగల్ల జంగమ్మ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.






# ఆరు నెలల గ్రామపంచాయతీ పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

**-మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి.**

**-పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనలు వెంటనే ఇవ్వాలి!**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు, మండ్ల రాజు.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి లోసమస్యలపై వినతిపత్రం అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పోరాట ఫలితంగా పెండింగ్ జీతాల కోసం 150 కోట్లు విడుదల చేసిందని కానీ ఇప్పటికీ కార్మికులకు వేతనాలు చెల్లించలేదని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సీఐటీయూ, జిల్లా అధ్యక్షులు, మండ్ల రాజు ,మాట్లాడుతూ చాలిచాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కోవ్వోత్తిలాగా కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపుతుందాని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం జరిగింది, గ్రామపంచాయతీ కార్మికులు వారి పిల్లల కు విద్యకు సంబంధించిన వస్తువులు (సమగ్రి) ఇప్పించడం కోసం కూడా వారితో డబ్బులు లేవు, ఈ ప్రభుత్వం వారి పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా విధానాలను అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదాని హెచ్చరిస్తున్నాము. గ్రామ పంచాయతీ కార్మికులకు. అర్హులైన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని. సబ్బులు, నూనెలు. యూనిఫామ్. బూట్లు. గ్లౌజులు. ఇవ్వాలని మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని. ఉద్యోగ భద్రత కల్పించాలి. గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులను ఆపాలి డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000/- ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. జీవో నెంబర్ 51 సవరించాలని. ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల కు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంత్ నాయక్. జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు హనీఫ్. జిల్లా నాయకులు శ్రీనివాస్. లక్ష్మన్న రామచంద్రయ్య నారాయణ లక్ష్మీనారాయణ రాములు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# లండన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర



అక్షర విజేత, నిజామాబాద్
సిటి : నిజామాబాద్ నగరంలోని లండన్ కిడ్స్ పాఠశాలలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మౌనిక మెహర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నపూర్ణ, రమ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చిన మాజీ సర్పంచ్: శ్రీనివాసరెడ్డి



అక్షర విజేత ఎర్రుపాలెం:
త్రాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామం దళితవాడ ప్రజలు ఎన్నో ఏళ్లుగా నీటి సదుపాయం లేక అనేక అవస్థలు పడుతున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు నీళ్లు రాక వచ్చిన లీకులమయమై మురికి నీరురావడం వలన అవి తాగుటకు నిరూపయోగం అవుతున్నట్లు గ్రామస్తులు వాపోయారు.ఇట్టి అవస్థలను బుచ్చిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ యరమల శ్రీనివాసరెడ్డి దంపతులు దృష్టికి తీసుకురాగా వారి కుమారుడు రాజశేఖర్ రెడ్డి (చింటూ) పేరుమీద వెనువెంటనే స్పందించి తమ సొంత ఖర్చులతో దళితవాడలో బోరు వేయించి దళితుల దాహార్తి తీర్చిమానవత్వం చాటుకున్నారు. మా దాహార్తి తీర్చి మానవత్వం చాటుకున్న సర్పంచ్ దంపతులకు దళితవాడ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జంగా శేసిరెడ్డి,మారపాక బాబురావు, కోపూరినరేష్, కొండూరి యాకోబు, ఇనపనూరి నాగేశ్వరరావు,గాబ్రీలు గ్రామస్తులు కాలనీ వాసులు ఆ దంపతులకు అభినందనలు తెలిపారు

# జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చెయ్యండి

**-ఆశించే స్థాయి నుంచి..శాసించే స్థాయికి బీసీలు ఎదగాలి**
**-దేశమంతా బీసీ ఉద్యమం..ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగేరయ్యాలి**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలనే సంకల్పంతో దేశమంతా బీసీ ఉద్యమాన్ని విస్తరించి, ఢిల్లీ కోటపై బహుజన జెండాను ఎగురవేసేందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఉద్యమాలు కొనసాగుతున్నాయని, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఆగస్టు 7న పంజాబ్ లోని అమృత్ సర్ లో జరిగే అఖిల భారత జాతీయ ఓబిసి 9వ మహాసభ వాల్ పోస్టర్ ను ఈ రోజు హన్మకొండ లోని బాలసముద్రంలో గల ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. మన చెమట చుక్కల ద్వారా మన నెత్తుటిని చిందించి దేశ సంపదను సృష్టించే మనం, అన్ని రంగాల్లో వెనుకబడడానికి కారణం చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడమేనన్నారు. దేశ జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న మనం, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడంతో మనం అడుక్కునే స్థాయికి దిగజారితే, అర శాతం ఉన్న అగ్రవర్ణాలు అధికారం అనుభవిస్తూ, అన్ని రంగాలను వారి గుప్పిట్లో పెట్టుకున్నారన్నారు. బీసీ అంటే బ్యాక్వర్డ్ క్లాస్ అని మనలను ఎప్పటికీ వెనకకు నెట్టివేస్తున్నారని, బీసీ అంటే ఒక బిగ్గెస్ట్ క్యాస్ట్ అని, బ్రిలియంట్ క్యాస్ట్ అని, బెస్ట్ క్యాస్ట్ అని ప్రపంచానికి చాటిచెప్పేలా బీసీ లోకమంతా కంకణ బద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగాలలో బీసీలకు రావాల్సిన వాటాను బీసీలకు ఇవ్వాలని, బీసీలకు విధించిన క్రిమిలేయర్ రద్దు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టి, రిజర్వేషన్లలో మేమెంతో మాకు అంతా వాటా కల్పించాలని, మండల్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు పరచాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు కోటా విధించాలి



అనే నినాదంతో హలో బీసీ..చలో అమృత్ సర్ కార్యక్రమంతో 9వ అఖిలభారత జాతీయ ఓబీసీ మహాసభను ఆగస్టు 7న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ సోదరులు, బీసీ యువత, బీసీ విద్యార్థులు, బీసీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ ఓబీసీ మహాసభ ను విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్ గౌడ్, పంజాల మధు, దాడి రమేష్ యాదవ్, కురిమిళ్ల శ్రీనివాస్, తాళ్లపెల్లి రమేష్, కడారి అనిల్, పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**
**ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన యుఎస్ఎఫ్ఐ నాయకులు**



అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మండల కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ఫుల్ చందు గారిని యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు తో మరిపెడ మండల నాయకులు కలిసి మరిపెడ మండలంలో ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్మడాన్ని వ్యాపారంగా చేస్తున్నారని స్కూల్ టైం పెట్టి యూనిఫామ్ వారి స్కూల్లోనే కొనాలనేటువంటి నిబంధన పెడతా ఉన్నారు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు రేకుల షెడ్లు లో పాఠాలు బోధిస్తున్నారు వర్షాకాలం ఒకవైపు కురుస్తుంటే ఒకవైపు విద్యని బోధిస్తున్నారు ప్రైవేటు పాఠశాలలో ఫిట్నెస్ లేనటువంటి బస్సులు నడుపుతున్నారు గొర్రెల మందలను తోలినట్టుగా తోలుతున్నారు బస్సులో ఫీజుల కోసం వేధిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు అన్నారు ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ కేశవ ప్రణయ్ సందీపు సతీష్ కుమార్ పృథ్వి మల్లేశం శ్రీను సంతోష్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# పొలాల్లో ఆక్రమణలు తొలగించి వరద నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాలి

## తాసిల్దార్ కు విన్నవించుకున్న రైతులు, చిన్న కారు రైతులు,

గోపాలపురం అక్షర విజేత
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో పొలాలో ఆక్రమణలు తొలగించివరద నీరు సక్రమంగా ప్రవహించేలా చేయాలని తాసిల్దార్ కలిసి వినతి పత్రం సమర్పించిన రైతులు, కౌలు రైతులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు పోకుండా చేనుపక్క కాలువల్లో చిన్న తూ రాల పెట్టి మట్టితో పూడ్చివేయడంతో వరద నీరు కాలువలు అంటే పోకుండా రోడ్డు దాటి పక్కనున్న చేలుల్లోకి వెళ్ళటం ద్వారా చేలు ఇసుకమేటలు వేస్తున్నాయి ఈ సమస్య పరిష్కరించాలని సర్వే చేసి ఆక్రమణల తొలగించి వరద నీరు సక్రమంగా ప్రవహించేలా చేయాలని రైతులు తాసిల్దార్ కు విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి ఆర్ఐ ని ఆ ప్రాంతానికి పంపిస్తానని తెలియజేశారు. దేవరపల్లిలో చింతకుంట పుంత, కొండ చెరువు ప్రాంతంలో ఆక్రమణలు తొలగించాలని ఈ ప్రాంత కౌలు రైతులు, రైతులు, చెట్లు దుర్గారావు, ఓరుగంటి శివరాజు, పిన్నమని సత్యనారాయణ, కోరుతున్నారు.



# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్ మండల్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆషాడ మాస ఉత్సవాలో భాగంగా ఆలయాన్ని ధర్మకర్త విగ్రం వేణుగోపాల్ గౌడ్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు అమ్మవారి కళ్యాణం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మహేష్ శర్మ, కార్తీక్, శ్రీ చరణ్. ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త విగ్రం వేణుగోపాల్ గౌడ్ దంపతులచే మంత్రోచ్ఛరణ మధ్య అమ్మవారి కళ్యాణం వైభవంగా జరిగింది. విగ్రం వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మంగళవారం నాడు అమ్మవారికి నిర్వహించే బోనాలకు కార్యక్రమాన్ని పెద్ద శంకరంపేట పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని మధుసూదన్ , జంగం శ్రీనివాస్ .బక్కరెడ్డి, దాదిగారి గంగాధర్ సెట్,మురలీ పంతులు, గంగాధర్ గౌడ్, భూమేశ్వర్ గౌడ్. సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్. ప్రభాకర్ గౌడ్ . కుమార్ గౌడ్ . గడ్డం వెంకన్న. నీల కంటి విట్టల్, దేవేందర్. మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలోమున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ యాకయ్య మృతి



అక్షర విజేత మరిపెడ:-
మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఆఫీసర్ జటంగి యాకయ్య ( 37) సోమవారం తెల్లవారుజామున ఖమ్మం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బంధువులు తెలిపిన కథనం ప్రకారం జిల్లాలోని దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన జటంగి యాకయ్య యాదవ్, రెవిన్యూ డిపార్ట్మెంట్ లో వీఆర్వో గా పనిచేశారు. ఇటీవల కాలంలో రెవెన్యూ సిబ్బందిని మరిపెడ మున్సిపాలిటీకి ప్రభుత్వం కేటాయించగా, 4వ వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం డ్యూటీ చేసిన యాకయ్య ఆయన సతీమణి గ్రూప్ వన్ పరీక్ష లు రాయడానికి ఆయన సతీమణి తో కలిసి ఇద్దరు భార్యకు హైదరాబాదులో , ఆయనకు ఖమ్మం పరీక్ష కేంద్రం పడింది, ఆయన భార్యను బస్సు ఎక్కించటానికి బస్టాండ్ వైఫ్ వెళ్లగా మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవరు అతివేగంతో వచ్చి బైక్ ను ఢీకొట్టినట్లు తెలిపారు. దీంతో వెనకాల ఉన్న యాకయ్యభార్య తొంటికి , తలకు తీవ్ర గాయాల కాగ ఆమె స్పృహ కోల్పోగా, యాకయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి ఇద్దరు చిన్న కూతుర్లు ఉన్నట్లు వివరించారు.

**-యకయ్య మృతికి అధికారుల సంతాపం..**

ఖమ్మంరోడ్డు ప్రమాదంలో జటంగి యాకయ్య యాదవ్ మృతి చెందడం పట్ల మున్సిపాలిటీ, రెవెన్యూ ఉద్యోగులు దిగ్భ్రాంతి కి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, తాహసిల్దార్ డీ సైదులు ఖమ్మం వెళ్లి యాకయ్య మృతదేహాన్ని సందర్శించారు.పోస్టుమార్టం అనంతరంఆయన పార్థ దేహాన్ని స్వగ్రహమైన దాట్లకు తరలించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపినివాళులర్పించారు.

## విద్యార్థినిలకు కౌమర దశపై అవగాహన కల్పించిన అధికారులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినిలకు వర్డ్ సంస్థ మానిటరింగ్ ఎస్. రాజు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ లావణ్య లు సోమవారం విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఏర్గట్ల మండల జి.పి. కార్యదర్శులు



అక్షర విజేత, మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని మూడు గ్రామ పంచాయతీలకు చెందిన ముగ్గురు కార్యదర్శులు బదిలీపై సోమవారం వెళు న్నారని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎం.పీ.ఓ. శివ చరణ్ తెలిపారు. ఏర్గట్ల మండలంలోని తడపాకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా శ్రీకాంత్ విధులు నిర్వర్తించారని, బదిలీపై ఈరోజు మెండోరా మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా బదిలీపై వెళ్తున్నారని వారు తెలిపారు. గుమ్మిరాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన భార్గవ్ మెండోల మండలం ఎల్కటూరు గ్రామానికి బదిలీపై వెళ్తున్నారని వారన్నారు. దోంచంద గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన రాకేష్ బదిలీపై భీంగల్ మండలం లోని లింగాపూర్ గ్రామపంచాయతీకి కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్నారని తెలిపారు. బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు ఆయా గ్రామాల ప్రజలకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని కొనియాడారు. బదిలీలు సహజమేనని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తే గుర్తింపు దానంతట,అదే లభిస్తుందని మండల అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న

## వడ్డెపల్లి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి గుడిలో హుండీ సొమ్ము దొంగల పాలు

**ఇదే దొంగ గత వారం ప్రయత్నించి విఫలం ఈ సారి హుండీ కొల్లగొట్టి ఉడాయింపు**

**ముసుగులో వచ్చిన దొంగ హుండీ తెరిచి సొమ్ముతో పరారు**

**సిసి కెమెరాలలో దొంగతనం చేసిన తీరు రికార్డు అయిన దృశ్యం**

**గత వారం గుడిలో దొంగతనయత్నం జరుగగా నిద్రావస్థలో నిర్వాహకులు**

**పోలీసులకు పిర్యాదు చెయ్యడంలో అలసత్వం నిర్వహకుల పై పలు అనుమానాలు**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
హత్నూర మండల పరిధిలోని వడ్డెపల్లి గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి గుడిలోకి ఒక ముసుగు దొంగ ప్రవేశించి హుండీ సొమ్ముతో పరారు అయ్యాడు. సోమవారం నాడు ఉదయం ఒంటి గంటల 41 నిముషాల కు ఒక దొంగ బూడిద జీన్స్ ప్యాంటు, భూడిద రంగు జెర్కిన్ వేసుకొని మూతికి మాస్కు వేసుకొని ఉన్నాడు. చేతిలో ఒక ఇనుప రాడ్డు తొ వచ్చి అలవోకగా హుండీ తెరిచి అందులో భక్తులు వేసిన కానుకలు సొమ్ములను అటు ఇటు చూసి ప్యాంటు జేబుల్లోకి తోసి అక్కడి నుండి ఉడాయించాడు. ఆ దొంగకు కెమెరాలు ఉన్నట్టు తెలుసేమో కాబోలు ఒక పథకం ప్రకారం ముందుగానే మొఖం కనబడకుండా తగు జాగ్రత్తలు పడ్డట్టు తెలుస్తుంది. గత మంగళవారం నాడు ఇదే దొంగ లాకర్ తెరువ డానికి ప్రయత్నించి విఫలం కాగ అమ్మవారికి దండం పెట్టి భక్తి చాటుకొని పలాయనం చిత్తగించాడు. కాగా గతంలో ఆలయంలో రెండు సార్లు దొంగతనం జరిగింది. అప్పుడు హుండీ ఊరవతల లభ్యం అయింది. ఇంత జరుగుతున్నా గుడి నిర్వాహకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతవారం ఒక ముసుగు దొంగ దొంగతనానికి యత్నించినట్టు తెలిసిన కనీస తగు జాగ్రత్తలు చేపట్టకుండా గుడి నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదివరకే పోలీసులకు పిర్యాదు చేసి ఉంటె ఈ సారి హుండీ లొ సొమ్ము ను కాపాడేందుకు అవకాశం ఉండేదని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఇండియన్ బ్యాంక్ దౌల్తాబాద్ శాఖ లో ఎవ్వరికీ రుణ మాఫీ కాలేదు

**నస్తీపూర్ రైతు ఆర్.వెంకట్ రెడ్డి ప్రజావాణిలో పిర్యాదు**

**సాంకేతిక లోపం కారణంగా రుణ మాఫికి అడ్డంకులు బ్యాంకు మేనేజర్ ప్రత్యుష**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
రాష్ట్రంలో ఒకవైపు రుణ మాఫి అయిందని ప్రభుత్వ పెద్దలు సంబురాలు చేస్తుంటే ఇండియన్ బ్యాంకు దౌల్తాబాద్ లొ శాఖలో మాత్రం రుణ మాఫీ జరుగా లేదు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ఇండియన్ బ్యాంక్ దౌల్తాబాద్ శాఖ లో ఎవ్వరికీ రుణ మాఫీ కాలేదని ఆర్.వెంకట్ రెడ్డి అనే రైతు సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశాడు. తాను ఇండియన్ బ్యాంకు దౌల్తాబాద్ శాఖలో 52 వేల రుణం ఆగస్టు 2023 లో తీసుకున్నానని వెంకట్ రెడ్డి తెలిపారు. మండలంలోని అదికారులను కలిసిన తర్వాత కలెక్టర్ కార్యాలయం గడపను తట్టాడు వెంకట్ రెడ్డి. అక్కడ జిల్లా వ్యవసాయ అధికారులు ఫోన్ లో ఎంట్రీ చేస్తే నో ఫౌండ్ అని వచ్చిందని చెప్పాడు. ఆ తర్వాత లీడ్ బ్యాంక్ మేనేజర్ ని కలిస్తే వేచి చూడండి అని ఉచిత సలహా ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ బ్యాంక్ దౌల్తాబాద్ శాఖ లో రైతులకు ఎవ్వరికీ ఋణమాఫీ కాలేదని రైతులు ప్రశ్నించారు. సంబందిత అధికారులు వెంటనె స్పందించి రైతు రుణ మాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. అయితే ఇట్టి విషయాన్ని బ్యాంకు మేనేజర్ ప్రత్యుష ను వివరణ కోరగా తాము ప్రభుత్వనికి నివేదిక పంపామని కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫి రాలేదని వివరణ ఇచ్చారు.

## దేవరకొండ లో బిజెపి ఓ బి సి ఆధ్వర్యం లో ఎమ్మార్వో కి వినతిపత్రం....



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని దేవరకొండ ఎమ్మార్వో బీజేపీ బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ దాసు చండీశ్వర్ ఆద్వర్యం లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాళ్ళ వెంకటేష్ పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ పేరుతో బిసి లకు ఇచ్చిన హామీలన్నీ 100 రోజుల లోపే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి నేటికి ఆరు నెలలు పూర్తి అవుతున్న ఒక్క హామీ నెరవేర్చనందున ఓ బి సి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందచేయడం జరిగింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తక్షణమే ప్రతి ఒక్కటి అమలు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమించి బీసీల తరపున పోరాటం చేస్తామని జరగబోయే పరిణామాలకు ప్రభుత్వంమే బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ నూతన గురుకుల ప్రిన్సిపాల్ గా నిర్మలాదేవి..







అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపల్ గా నిర్మలదేవి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ ఎన్.అనురాధ మెదక్ జిల్లా టీజీఎస్ డబ్ల్యూఅర్ఎస్/జూనియర్ కాలేజ్ గర్ల్స్ తూప్రాన్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సోమవారం బదిలీ అయిన ప్రిన్సిపాల్ కు,నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ కు ఉపాధ్యాయ బృందం,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పూలమాలతో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్ మండల్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆషాడ మాస ఉత్సవాలో భాగంగా ఆలయాన్ని ధర్మకర్త విగ్రం వేణుగోపాల్ గౌడ్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు అమ్మవారి కళ్యాణం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మహేష్ శర్మ, కార్తీక్, శ్రీ చరణ్. ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త విగ్రం వేణుగోపాల్ గౌడ్ దంపతులచే మంత్రోచ్ఛరణ మధ్య అమ్మవారి కళ్యాణం వైభవంగా జరిగింది. విగ్రం వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మంగళవారం నాడు అమ్మవారికి నిర్వహించే బోనాలకు కార్యక్రమాన్ని పెద్ద శంకరంపేట పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని మధుసూదన్ , జంగం శ్రీనివాస్ .బక్కరెడ్డి, దాదిగారి గంగాధర్ సెట్,మురళీ పంతులు, గంగాధర్ గౌడ్, భూమేశ్వర్ గౌడ్. సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్. ప్రభాకర్ గౌడ్ . కుమార్ గౌడ్ . గడ్డం వెంకన్న. నీల కంటి విట్టల్, దేవేందర్. మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

